**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: AT: SANGAREDDY**

O.S No 75 of 2020

Between:-
Smt Karra Kanaka Durgamba and others ...Petitioner/Plaintiff's
And
The Tahsildhar Uppal and 2 others ...Respondent/Defendant's
To
**D1:** The Tahsildhar, Uppal Revenue Mandal. Medchal-Malkajglri Dist. Telangana
**D03:** P MuralII S/o Late P Ramana Rao Aged about 65 years. Occupation Advocate R/0 Flat No.401. IV Floor. Venkatadri Nivas. Near LB.Nagar Muncipal office. Saroomagar. R.R.Dist. T.5-500060

Whereas the Plaintiffs has Instituted a suit for declaration has legal heirs of Late Karra Laxml Narsimha Murthy. If any person/s having objections are hereby summoned to appear to this court In person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 07-10-2023. at 10.30 AM. to answer the claim and further directed of your defense and to produce any documents in your possession or power upon which you base your defense.

//By Order of Court//
Pri Junior Civil Judge: Sangareddy
Sd/- **B.Chandrashekar Raju**
Counsel for Plaintiffs
Sd/- **B. Chandrashekhar Raju,** B.A.LLB Advocate, H.No. 13-10-112, New Gaddiannaram,Dilsukhanagar, Hyd-500060, T.S. Cell: 8247327722, 9490920002

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client/s is purchasing the Property bearing Agriculture Land total area admeasuring **Ac. 0-05 Gts,** in Survey Nos. 120/ఇ/6/1/2, 120/ఇ/6/1/1, 120/ఇ/6/2/2, Situated at **NAGARKUNTA VILLAGE & G.P.,** Shabad Mandal, RR Dist., Telangana from it's Legal Owners and peaceful Possessors namely **1. JOGU RAMESH** (Owner of Ac. 0-01.5 Gts. Land), **2. YERRAKUNTA SAI PRASAD** (Owner of Ac. 0-02.5 Gts. Land), **3. MALLI MAHESH** (Owner of Ac. 0-01 Gts. Land) and my Client also paid substantial sale consideration amount to the above said sellers for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Family Issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration/ Tahsildhar office, thereafter no claims of whatsoever nature shall not entertained.

Sd/- **S.VENKAT RAO, M.Com., LL.B.**
Advocate
Plot No. 1, Kondapur "X" Road,
Serilingampally, Hyderabad,
**Cell: 9848247466.**

**IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA W.P.No. 25871 of 2009**

**Between:**
G.Suresh Chandran Nair and others ...Petitioners
AND
Joint Collector II, Rangareddy District and others ...Respondents
To
1. G. Yadaiah, S/o. Late Achaiah, Aged about 60 years, Occ: Agriculture,
2. Bagamma, W/o. Late Sathiah, Aged about 55 years, Occ: House hold,
3. Yadagiri, S/o. Late Sathiah, Aged about 32 years, Occ: Agriculture,
4. Shankar, S/o. Late Sathiah, Aged about 27 years, Occ: Agriculture,
5. Shiva Kumar, S/o. Late Chandraiah, Aged about 27 years, Occ: Agriculture,
6. Vinod Kumar, S/o. Late Chandraiah, Aged about 24 years, Occ: Agriculture,
7. Jangaiah, S/o. Late Venkataiah, Aged about 45 years, Occ: Agriculture,
8. Raju, S/o. Late Venkataiah, Aged about 40 years, Occ: Agriculture.

All are residents of Gandiguda Village, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana State.

Please take notice that the above Writ has been filed by our clients challenging the proceedings passed by the 2nd respondent as confirmed by the 1st respondent and for other reliefs. An implead application is filed in the above writ by our clients as we were informed that you are the legal heirs of Late Achaiah and Late Venkataiah, who were Respondent 3 and Respondent 4 in the above Writ.

The hearing of the above Writ stands posted to 20-10-2023 for your appearance. You are, therefore, hereby directed to appear before the Hon'ble High Court on the above date at 10.30 AM either in person or through your counsel.

// BY THE ORDER OF THE HONOURABLE COURT //
Sd/- **N.CHANDRA SEKHAR,** Advocate
Flat No. 101, Golden Green Apartment,
Erramanzil, Hyderabad,
**Mobile No. 9963111101.**



ఇబ్రహీంపట్నంరూరల్ : చర్లపటేల్‌గూడలో మహిళకు బతుకమ్మ చీర అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



షాద్‌నగర్‌టౌన్ : మహిళలకు బతుకమ్మ చీరను అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

# ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ చీరలు

- **ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, యాదయ్య, జైపాల్ యాదవ్**
- **మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ**



ఆమనగల్లులో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 4 : రాష్ట్రంలో ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతికే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ గ్రామంలో బుధవారం మహిళలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. బతుకమ్మ కానుకలు అందుకున్న ప్రతి ఆడపడుచూ మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించి మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ వెంకటప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య, సర్పంచ్ గీతారాంరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు హరిప్రసాద్‌గౌడ్, ఎంపీడీవో వెంకటమ్మ పాల్గొన్నారు.

**మంచాల :** నోముల గ్రామంలో బతుకమ్మ చీరెలు, క్రీడా పరికరాలను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య, సర్పంచ్ బాల్‌రాజ్, సహకార సంఘం ఛైర్మన్ పుల్లారెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక

కడ్తాల్ : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రభుత్వం ఘనంగా నిర్వహించడంతోపాటు ఏటా మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల్ ప్రాంతాల్లోని నేతన్నలచే 250 డిజైన్లలో 25 రంగులలో చీరలను తయారు చేయించడం జరిగిందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు ఊర్లల్లో తిరుగుతున్నారని, వారు చెప్పే మాయా మాటలు, మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఢిల్లీలో బాసులు ఉంటారని, బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే బాసులని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా సామగ్రిని స్థానిక క్రీడాకారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జంగమ్మ, ఏఎంసీ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు సమితి మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, నర్సింహ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### సంప్రదాయానికి ప్రతీక..

ఆమనగల్లు : ఆడబిడ్డలకు పసుపు-కుంకుమ కింద సర్కారు సారెగా ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలను అందించి గౌరవిస్తున్నదని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. రాంనూంతల , ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. 76, 652 చీరలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 15 రకాల ఆట వస్తువులతో కూడిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ రాధమ్మ, నాయకులు లాలయ్య గౌడ్, వెంకటయ్య, రమేశ్, కిరణ్ పాల్గొన్నారు.

### వెల్లివిరిసిన ఆనందం

షాద్‌నగర్‌టౌన్ : అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ చీరల పంపిణీతో ఆడపడుచుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాకే పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా హిందూ మహిళల కోసం బతుకమ్మ చీరలు, ముస్లిం, క్రిస్టియన్లకు రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో బట్టల పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బక్కనయాదవ్, ఎంపీడీవో వినయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, సర్పంచ్‌లు శ్రీనివాస్, రాఘవేందర్, సాయిప్రసాద్, నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.



చేవెళ్లటౌన్: బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

**కొత్తూరు:** ఆటలు ఆడటం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు, క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ జేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డోలి రవీందర్, కొత్తూరు, నందిగామ మండలాల ఎంపీడీవోలు శరత్‌చంద్రబాబు, బాల్‌రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, దేశాల అంజమ్మ, సర్పంచ్‌లు రవీనాయక్, చిర్ర సాయిలు, వసుంధరమ్మ, మైసిగండ్ల రమాదేవి, సంతోష్‌నాయక్, వడ్డె తులసమ్మ, కాట్న రాజు, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, బ్యాగరి యాదయ్య, దర్శన్ పాల్గొన్నారు.

### పథకాలు దేశానికే ఆదర్శం

షాబాద్ : తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు నర్సింగ్‌రావు, చల్లా శ్రీరాంరెడ్డి, కుమ్మరిగూడ సర్పంచ్ కేతన, చర్లగూడ ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లేశ్ పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాల పండుగలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నదని ప్రజాప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ శైలజ, పీఏసీఎస్ ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు నారాయణ పాల్గొన్నారు.

**ఆదిబట :** ఆదిబట్ల, మంగల్‌పల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కళమ్మ, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్, కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య, కృష్ణంరాజు, మౌనిక, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాబాద్ : బతుకమ్మ చీర అందజేస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి



ఆదిబట్ల : మంగల్‌పల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్లు